# బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల / అధికారుల యూనియన్ల
# ఐక్య కార్యాచరణ కమిటీ
## ఆంధ్రప్రదేశ్ సర్కిల్

సర్క్యులర్ తేది 12-06-2010

కామ్రేడ్స్,

- 14-6-2010న భోజన విరామ సమయంలో ప్రదర్శనలు.
- 16-6-2010న ధర్నాలు

**డిమాండ్స్**

1. ఇచ్చిన హామీ ప్రకారం 1 కోటి జిఎస్ఎమ్ లైన్ల ఎక్విప్‌మెంట్ వెంటనే సేకరించాలి.
2. 3జి స్పెక్ట్రమ్ ఛార్జి మరియు బిడబ్ల్యుఏ (బ్రాడ్‌బ్యాండ్ వైర్‌లెస్ ఏక్సెస్) స్పెక్ట్రమ్ ఛార్జీల చెల్లింపు నుండి బిఎస్ఎన్ఎల్‌కు మినహాయింపు ఇవ్వాలి.
3. 1.1.2007 నుండి 78.2% ఐడిఏ ప్రాతిపదికగా వేతన సవరణ అమలుచేయాలి.
4. 1.1.2007కి ముందు రిటైరైన వారికి ఐడిఏ పెన్షన్ రివిజన్ ఎటువంటి వివక్షతా లేకుండా అమలుచేయాలి.
5. ఐటిఎస్ అధికారుల విలీనం వెంటనే జరగాలి.
6. బిఎస్ఎన్ఎల్/ఎంటిఎన్ఎల్ సర్వీసులను మాత్రమే వినియోగించాలని ప్రభుత్వ శాఖలు మరియు ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ఆదేశించాలి.

20.4.2010న కుదిరిన సమ్మె ఒప్పందంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 1 కోటి లైన్ల జిఎస్ఎమ్ ఎక్విప్‌మెంటు కొనుగోలు చేస్తామని కమ్యూనికేషన్స్ మంత్రి సమక్షంలో ఇచ్చిన హామీకి విరుద్ధంగా కేవలం 50 లక్షల లైన్ల ఎక్విప్‌మెంట్ కొనుగోలుకే బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు టెండరు పిలిచినట్లు తెలిసింది. 1 కోటి లైన్ల ఎక్విప్‌మెంటు కూడా ఈ సంవత్సరానికి సరిపోని పరిస్థితి వుండగా దానిని కూడా ఈ విధంగా సగానికి తగ్గించటం బిఎస్ఎన్ఎల్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర తప్ప మరొకటి కాదు. ఇంతేగాక ఎరిక్సన్, నోకియా, సీమెన్స్ మరియు అల్కాటెల్ లూసెంట్- ఈ మూడు పాశ్చాత్య బహుళజాతి సంస్థలను మాత్రమే ఈ టెండరులో పాల్గొనటానికి అనుమతించారు. వీటికన్నా తక్కువ రేటుకు ఎక్విప్‌మెంట్‌ను ఇవ్వటానికి సిద్ధంగా వున్న హువాయి, జడ్‌టిఇ (చైనా కంపెనీలు)లను దేశభద్రతా ప్రయోజనాల రీత్యా అనుమతించలేదని అంటున్నారు. కానీ ఆ తరువాత ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని, కొన్ని షరతులకు లోబడి ఈ చైనా కంపెనీల నుండి ఎక్విప్‌మెంటు కొనుగోలుకు ప్రైవేటు టెలికం కంపెనీలను అనుమతించింది. అవసరాని కన్నా చాలా తక్కువ ఎక్విప్‌మెంట్, అది కూడా ఎక్కువ ధరకు, చాలా ఆలస్యంగా లభించేలా చేసి బిఎస్ఎన్ఎల్‌ను దెబ్బతీసేందుకే ఇదంతా జరుగుతున్నది.

3జి స్పెక్ట్రమ్ కోసం రూ. 10,700 కోట్లు చెల్లించాలని ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌ను ఆదేశించింది. ప్రైవేటు కంపెనీలతో సమంగా బిఎస్ఎన్ఎల్ నుండి కూడా వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రైవేటు కంపెనీలు సామాజిక బాధ్యతలను నెరవేర్చకుండా లాభాల కోసమే పనిచేస్తున్నాయి. కానీ ఇందుకు విరుద్ధంగా సామాజిక బాధ్యత ప్రధానంగా, లాభార్జన ద్వితీయంగా బిఎస్ఎన్ఎల్ పనిచేస్తున్నది. కాబట్టి 3జి స్పెక్ట్రమ్ ఛార్జీని ప్రైవేటు కంపెనీలతో సమంగా బిఎస్ఎన్ఎల్ నుండి వసూలు చేయాలనటం అక్రమం. ఈ ఛార్జి చెల్లింపు నుండి బిఎస్ఎన్ఎల్‌కు మినహాయింపు నివ్వాలని, ఈ కోరికను ప్రభుత్వం ముందుంచాలని బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటును ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. కానీ మేనేజిమెంటు ఇందుకు విరుద్ధంగా రూ. 10,700 కోట్లు 3జి స్పెక్ట్రమ్ ఛార్జిని ప్రభుత్వానికి వెంటనే చెల్లించింది. కనీసం వాయిదాల పద్ధతిలో చెల్లించే ప్రయత్నం కూడా చేయలేదు. త్వరలో

బిడబ్ల్యుఏ స్పెక్ట్రమ్ ఛార్జి పేరుతో మరో రూ. 10,000 కోట్లు ప్రభుత్వానికి బిఎస్ఎన్ఎల్ చెల్లించాల్సి వుంటుంది. 3జి మరియు బిడబ్ల్యుఏ స్పెక్ట్రమ్ ఛార్జీల చెల్లింపు నుండి బిఎస్ఎన్ఎల్‌కు పూర్తి మినహాయింపు నిచ్చి దాని ఆర్థిక పటిష్టతను కాపాడాల్సిన అవసరం వుంది.

ఇతర ప్రభుత్వరంగ సంస్థలన్నింటిలో వేతన సవరణ బెనిఫిట్‌ను పే+78.2% డి.ఎ. పై ఇవ్వగా బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు, ఆర్థిక ఇబ్బందుల పేరుతో పే+68.8% డి.ఎ. పై మాత్రమే ఇచ్చింది. ఇటువంటి వివక్షత ఉండకూడదని 20.4.2010న జరిగిన చర్చలలో కమ్యూనికేషన్స్ మంత్రి, బిఎస్ఎన్ఎల్ సిఎండికి చెప్పారు. కానీ బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు, ఈ సమస్యను పరిశీలించే పేరుతో కమిటీని నియమించి తాత్సారం చేస్తున్నది. 6వ వేతన సంఘం సిఫార్సుల పూర్తి ప్రయోజనాన్ని ఐటిఎస్ అధికారులకు అమలుచేస్తున్న మేనేజిమెంటు ఉద్యోగులకు, అధికారులకు మాత్రం మంత్రుల కమిటీ సిఫార్సుల ననుసరించి ఇవ్వాల్సిన పే+78.2% డి.ఎ. పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నది. ఇతర ప్రభుత్వరంగ సంస్థలతో సమంగా పే+78.2% డి.ఎ. పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇచ్చేందుకు బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు వెంటనే అంగీకరించాలి.

1.1.2007కి ముందు రిటైరైనవారికి ఐడిఏ పెన్షన్ రివిజన్‌కు వీలుగా డిఓటి నుండి ఒక నోట్ తయారుచేసి మంత్రివర్గం ఆమోదానికి 3 నెలలలోగా పంపిస్తామని 20.4.2010న జరిగిన చర్చలలో కమ్యూనికేషన్స్ మంత్రి హామీ ఇచ్చారు. 1.1.2007 తరువాత రిటైరైన వారితో పోలిస్తే ఎటువంటి వివక్షతా లేని విధంగా 1.1.2007కు ముందు రిటైరైన వారి ఐడిఏ పెన్షన్ రివిజన్ చేయాలి.

ఐటిఎస్ అధికారుల విలీనాన్ని ఇచ్చిన గడువులోగా అమలుచేయాలి.

తమ రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, తమ అధీనంలో వున్న ప్రభుత్వరంగ సంస్థలు, తమ ప్రభుత్వరంగ సంస్థల ఉత్పత్తులను/సేవలను మాత్రమే వినియోగించాలని కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఆదేశించింది. దీని ఫలితంగా అనేక ప్రభుత్వరంగ సంస్థలకు ఆర్డర్లు పెరిగి అవి నష్టాల నుండి బయటపడి లాభాలు గడించాయి. (కేరళ ఎలక్ట్రిసిటీ బోర్డు తనకి అవసరమైన ఎనర్జీ మీటర్లను ప్రభుత్వరంగ సంస్థ యుఇఐ నుండి, కేబుల్స్‌ను మరో ప్రభుత్వరంగ సంస్థ ట్రాకో కేబుల్స్ నుండి కొన్నది. కేరళ ఆరోగ్యశాఖ తనకి కావలసిన మందులను కేరళ స్టేట్ డ్రగ్స్ & ఫార్మాస్యూటికల్స్ నుండి కొన్నది.) ఇదే విధంగా కేంద్ర ప్రభుత్వ శాకలు, ప్రభుత్వరంగ సంస్థలు అన్నీ కూడా తమకు కావాల్సిన టెలికం సేవలన్నింటిని ప్రభుత్వరంగ సంస్థలయిన బిఎస్ఎన్ఎల్/ఎంటిఎన్ఎల్‌ల నుండి మాత్రమే తీసుకోవాలని ఆదేశించాలి.

బిఎస్ఎన్ఎల్‌ను దెబ్బ తీసేందుకు ప్రభుత్వం మరియు స్వదేశీ/విదేశీ ప్రైవేటు టెలికం కంపెనీలు చేస్తున్న కుట్రని ఓడించేందుకు జరుగుతున్న పోరాటంలో భాగంగా ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు ననుసరించి 14.6.2010న భోజన విరామ సమయంలో ప్రదర్శనలను, 16.6.2010న ధర్నాలను అన్ని జిల్లాలలో జయప్రదంగా అమలుచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

అభినందనలతో...

*J. Sampath Rao*

*Convener, Circle JAC.*